COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 05 మే, 2023.

## జివో నం.1ను వెంటనే ఉపసంహరించుకోవాలి

అప్రజాస్వామిక జి.వో.నం. 1కు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఒక వైపు ఆందోళనలు జరుగుతుంటే పకడ్బందీగా అమలు చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం గర్హనీయం. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రజా ఉద్యమాలను, పౌరహక్కులను హరించివేసే జివో నం. 1ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో శాంతిభద్రతలను సమీక్ష చేస్తూ జివో నం. 1ని పటిష్టంగా అమలు చేయాలని నిన్న ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు వచ్చిన వార్తలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. జివో నం. 1కు వ్యతిరేకంగా రాష్ట్రంలో పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాలు, లాయర్లు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు నిరంతరంగా నిరసనలు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోగా మరింత తీవ్రంగా అమలు చేయమని చెప్పడం అంటే ప్రజాభిప్రాయాన్ని ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడమే.

ఇప్పటికే రాష్ట్రంలో అప్రకటిత నిషేధాజ్ఞలు కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సభలకు అనుమతినివ్వడం లేదు. పైగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలకు ముందే గృహనిర్బంధాలు, ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. అధికార పార్టీ నిర్వహించే సభలకు ఈ షరతులేవీ వర్తించకపోవడం చూస్తుంటే ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నోరు నొక్కే ప్రయత్నమే ఇది.

రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ వైఖరిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు నిరసించాలి. ప్రతిష్టకు పోకుండా ఇప్పటికైనా జివో నం. 1ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. జివోను ఉపసంహరించుకోకపోతే వైసిపి ప్రభుత్వం ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని సిపిఐ(యం) హెచ్చరిస్తున్నది.

**(వి. శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి